ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 23 జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ప్రజా సేవకుడికి మంత్రి హోదా

## - విజ్జన్నను సత్కరించిన వినోద్



పెద్దపల్లి ప్రతినిధి జులై 22 ప్రజా జ్యోతి; పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే విజ్జన్న (విజయ రమణారావు) కు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి హోదా కల్పించడం సంతోషకరమని విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును శివ పల్లి లో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# కరీంనగర్‌లో అర్ధరాత్రి

# దొంగల హల్చల్

- సినీ ఫక్కీలో భారీ దొంగతనం
- పీఎంజే జ్యువెలర్స్ దోపిడీ మరువకముందే..మరో భారీ దోపిడీ
- ఇంట్లోకి చొరబడి కుటుంబాన్ని బంధించి దోపిడీ
- రూ.25 లక్షల నగదు,54 తులాల బంగారం అపహరణ
- వరుస దోపిడీలతో వణికిపోతున్న కరీంనగర్
- దొంగలకు కరీంనగర్ సేఫ్ జోన్‌గా మారుతోందా..?
- భయాందోళనలో నగర ప్రజలు



కరీంనగర్ క్రైం, జూలై 22, (ప్రజాజ్యోతి):ఒకప్పుడు ప్రశాంత నగరంగా పేరొందిన కరీంనగర్‌లో వరుస దొంగతనాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలర్స్ దోపిడీ ఘటనను పోలీసులు ఛేదించి నిందితులను అరెస్టు చేసినా,నేరగాళ్ల ఆగడాలకు మాత్రం అడ్డుకట్ట పడినట్లు కనిపించడం లేదు.ఆ ఘటన మరువకముందే తాజాగా నగరంలోని భగత్‌నగర్

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి



# భూసమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి లక్ష్యం



## :అదనపు కలెక్టర్ బీ.ఎస్. లత స్పష్టం

(గొల్లపెల్లి జులై 22 ప్రజాజ్యోతి) గొల్లపెల్లి మండలం లోని బింరాజ్ పల్లి రీ సర్వేలో అధికారులకు రైతులు సహకరించాలిఆధునిక సాంకేతికత జియో ట్యాగింగ్‌తో భూముల గుర్తింపు గొల్లపల్లిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీ సర్వే పనులను అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా పూర్తిచేసి రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత పేర్కొన్నారు భీమ్ రాజ్ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం భూభారతి రీ సర్వేపై నిర్వహించిన అవగాహన సదస్సు గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్



# జిపి నిధుల గోల్ మాల్ పై విచారణ.. నిజాలు వెలికి తీసేనా?

## - జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టాలనీ కోరుతున్న పిర్యాదు దారు

ఎండపల్లి, జూలై 22 ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామపంచాయతీలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారుల ఆదేశం మేరకు బుధవారం ఎంపీడీవో నిర్వహి ంచిన విచారణ నామ మాత్రంగా సాగిందని సామాజిక సేవకులు

# కరీంనగర్‌లో కాంగ్రెస్ భారీ నిరసన

– రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నేతలు
– నీట్ పేపర్ లీక్‌పై కేంద్రాన్ని నిలదీసిన కాంగ్రెస్




**కరీంనగర్ టౌన్,జూలై 22( ప్రజాజ్యోతి )** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకుల అరెస్టును ఖండిస్తూ, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్, కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బుధవారం భారీ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడిందని ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరపాలని కోరారు. విద్యార్థులకు మద్దతుగా నిర్వహించిన శాంతియుత నిరసనలను అణిచివేస్తూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. “రాహుల్ గాంధీ గొంతు నొక్కినా కాంగ్రెస్ ఉద్యమం ఆగదు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో చోటుచేసుకుంటున్న అవినీతి ఘటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. నిరసన కార్యక్రమం సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకోగా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులపై బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని, పోలీసుల లాఠీచార్జీలో పలువురు కార్యకర్తలు గాయపడినట్లు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్,జూలై 22( ప్రజాజ్యోతి )** మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్‌పల్లి వినోద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ నగరంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, మాజీ ఎంపీ వినోద్ కుమార్ కరీంనగర్ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. స్మార్ట్ సిటీ జాబితాలో కరీంనగర్ లేకపోయినా, కేంద్ర ప్రభుత్వంతో పోరాడి, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి కరీంనగర్‌ను హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. వినోద్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్,



మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రెడ్డవేన మధు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, యూసుఫ్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి-మహేష్, వాల రమణారావు, ఐలేందర్ యాదవ్, అజిత్ రావు, సదానంద చారి, మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు జమీలుద్దీన్, బీఆర్ఎస్ మైనార్టీ నగర అధ్యక్షుడు సౌకత్ అలీ, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర యువజన ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సంపత్‌రావు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్..

**ముత్తారం, జూలై 22(ప్రజాజ్యోతి)** మండలంలోని మైదాబండ గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రం తిరుపతి తండ్రి ఎర్రం బుచ్చయ్య ఇటీవల మృతి చెందగా, బుధవారం మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధు ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల



రాజిరెడ్డి,మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, వెంకట్ రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆషాడ మాస గోరింటాకు సంబరాలు.



**గంభీరావుపేట జూలై 22 (ప్రజా జ్యోతి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్, కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ .వి. వాణి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. .వి. విజయలక్ష్మి గారి అధ్యక్షతన గోరింటాకు సంబరాలు విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ, గోరింటాకు ఔషధ గుణాలు కలిగి ఉండటం వల్ల మన శరీరంలో ఉన్న అధిక ఉష్ణోగ్రతను తగ్గించుటలోనూ, చర్మ సంబంధ వ్యాధులను నిర్మూలన చేయడంలోనూ ఎంతో ఉపయోగపడుతుందని , తెలంగాణ ఆచార వ్యవహారాలకు, సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకోవడం చాలా మంచిదని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ఆషాడ మాస గోరింటాకు సంబరాలలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని పొందామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజాస్వామ్యన్ని కూని చేస్తున్న రేవంత్ సర్కార్



**చొప్పదండి, జూలై 22 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దొంతి సారపు సంపత్ విమర్శించారు. గతంలో రైతులు వారి ఇష్టపూర్వకంగా ఎన్నుకొని ఏర్పాటు చేసుకునే ప్రాథమిక సహకార కమిటీ సంఘాల ను నేరుగా వారి కార్యకర్తల కు కేటాయిస్తున్నారని అన్నారు. ప్రత్యక్ష ఎన్నికలు పెడితే ప్రభుత్వం పట్ల రైతులు అసంతృప్తితో ఉన్నారని, ఓటమి పాలు అయితామనే భయంతో నామినేటెడ్ పర్వానికి ప్రభుత్వం తెరతీసిందని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



**కోనరావుపేట, జూలై.22 (ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జిన్నా శ్రవణ్,తండ్రి చంద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చలిమెడ లక్ష్మీ నరసింహారావు సహకారంతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్నా అనిల్ కుమార్, మాట్లాడుతూ. కష్టకాలంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిన లక్ష్మీనరసింహారావు, కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష, యూత్ అధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్, ఉపాధ్యక్షులు వంగాల శ్రీనివాస్, నాయకులు నందగిరి భూమేష్ గౌడ్, ఎండి రహీం, ఎనగంటి కిషన్, శనిగరపు పరుశరాములు, ఎనగంటి ఆనందం, జిన్నా శ్రీకాంత్, జిన్న సత్తయ్య, పరుశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల సింగిల్ విండో చైర్మన్‌గా అన్నేడి భాస్కర్ రెడ్డి బాధ్యతల స్వీకారం



**సుల్తానాబాద్, జూలై 22: ( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలం సుద్దాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) చైర్మన్‌గా నియమితులైన అన్నేడి భాస్కర్ రెడ్డి బుధవారం నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఈవో సతీష్ నూతన చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నేడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలు అందించేందుకు పాలకవర్గంతో సమన్వయంగా పనిచేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాల పంపిణీ వంటి సేవలను పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు మాజీ సర్పంచులు సాయి కిరణ్, అశోక్ రెడ్డి, దిలేశ్వర్ రావు, పాలకవర్గ సభ్యులు, సహకార సంఘం సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని నూతన చైర్మన్, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బోనాల మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,జులై,22:ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్మండలంచిర్లవంచ గ్రామంలోవేములవాడపట్టణం లో పలు కులసంఘాల ఆధ్వర్యం లోనిర్వహిస్తున్నబోనాలమహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోవేములవాడమునిసిపల్చైర్మన్, పులకం. రాజు,వైస్,చైర్మన్,నరాల. శేఖర్,పట్టణప్రజలు,వేములవాడ,కాంగ్రెస్నాయకులు,కులసంఘనాయకులు,చీర్లవంఛసర్పంచ్,కొలుగరి. క్రిరణ్మయి,మధు,వార్డ్మెంబెర్స్,కులసంఘనాయకులుకాంగ్రెస్నాయకులుపాల్గొన్నారు.



# విద్యార్థులపై పోలీసుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధం

**–నీట్ పేపర్ లీకేజీపై బాధ్యులు జవాబుదారీ వహించాలి:**

**–మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వర్కిల్ల రాజయ్య**



**సుల్తానాబాద్ జులై 22 ( ప్రజా జ్యోతి )** శాంతియుతంగా తమ హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగానికి దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వర్కిల్ల రాజయ్య తీవ్రంగా ఖండించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, వారి గొంతును అణచివేయడం కాకుండా సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందని, ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటం, వారిని బలవంతంగా చెదరగొట్టడం సరైన విధానం కాదని రాజయ్య అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి, ముఖ్యంగా విద్యా ర్థులకు తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే హక్కు ఉందని పేర్కొన్నారు. ఆ హక్కును కాలరాయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఆందోళనలను అర్థం చేసుకుని వారికి న్యాయం చేయాలని, నీట్ పరీక్షల నిర్వహణ లో పారదర్శకతను తీ సుకురావడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని వర్కిల్ల రాజయ్య డిమాండ్ చేశారు.

# డాక్టర్ సీటు సాధించిన రేణికుంట విద్యార్థినీ

**– అభినందనలు తెలిపిన సర్పంచ్ అంజనేయులు**



**తిమ్మాపూర్, జులై 22 ( ప్రజాజ్యోతి ):–** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన బొంగాని రాజు మంజుల కూతురు బొంగాని చరిష్మా విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో గర్వకారణం. ఆమె కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ఇది గొప్ప ఫలితం ఈ విజయం ఒక్క విద్యార్థినిదే కాదు, మన గ్రామం మొత్తం సాధించిన విజయంగా భావిస్తున్నాం. ఈ సందర్భంగా ఆమెకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను. మన గ్రామంలోని ప్రతి విద్యార్థి ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి. గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజల తరఫున ఆమెకు అన్ని విధాలా శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డుసభ్యులు బోయిని శంకరయ్య, బావండ్ల ప్రవీణ్, కొర్రి వంశీ, కనపర్తి చంద్రశేఖర్, కుంభం అశోక్, బోయిని సతీష్, మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు బిరం మహేశ్వరి నాయకులు బొంగాని రమేష్, గొల్లపెల్లి మల్లేశం, గోనెల రాజు, స్వామి గోలి సంపత్ రెడ్డి, చింతల శ్రీనివాస్ బోయిని శ్రీనివాస్ బోదాసు ప్రవీణ్, అంగన్వాడీ టీచర్స్ ల్యాగల స్వరూప నల్లాల రజిత తదితరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

**– ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొల్మురి శ్రీనివాస్**



**రామగిరి, జూలై 22 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో కొత్తగా అర్హత సాధించిన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు వెంటనే సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయాలని బీజేపీ నేత, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొల్మురి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా కొత్త పెన్షన్ల మంజూరుపై స్పష్టమైన చర్యలు చేపట్టకపోవడం నిరాశ కలిగిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2,500 అందిస్తామని ప్రకటించిన హామీ కూడా అమలు కాలేదని ఆయన ఆరోపించారు. కుటుంబ పరిస్థితుల కారణంగా కొత్తగా వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వికలాంగులుగా మారిన అనేక మంది నెలల తరబడి, సంవత్సరాలుగా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య పెన్షన్‌ను రూ. 4,000కు, వికలాంగుల పెన్షన్‌ను రూ. 6,000కు పెంచుతామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. సంక్షేమం పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల ఆశలను వమ్ము చేస్తోందని పేర్కొన్న ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేసి ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలను సమీకరించి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ ప్రభుత్వం చెలగాటం

– ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
–నీట్ పరీక్షల లీకేజీ, రాహుల్–ప్రియాంక అరెస్ట్‌పై భగ్గుమన్న నిరసనలు
–ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



పెద్దపల్లి ప్రతినిధి జూలై 22 ప్రజా జ్యోతి; విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటోందని మూడు నెలల కిందట నీట్ పరీక్ష లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వరుస పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న తీరును నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసం ముట్టడికి యత్నించిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో బుధవారం కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, యువజన సంఘాల కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ తమ నిరసనను గట్టిగా చాటారు. ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ ఆందోళన సమాచారం అందుకున్న ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై నరేష్ తదితర పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుని పక్కకు తొలగించారు. ఆందోళనకారులను నిలువరించి ధర్నాను విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మీడియాతో మాట్లాడుతూ దేశంలో గడచిన 12 ఏళ్ల పాలనలో ఏకంగా 12 సార్లు ప్రశ్నపత్రాలు లీకయ్యాయని, నిరుద్యోగ యువత, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం అంధకారంలోకి నెట్టేస్తోందని ధ్వజమెత్తారు. మొన్నటికి మొన్న నీట్ పరీక్ష లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని, మానసిక వేదనతో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం అత్యంత బాధాకరమన్నారు. ప్రాణాలు కోల్పోయిన ప్రతి విద్యార్థి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం, పదేళ్లలో కోట్లాది మంది యువతను మోసగించిందని విమర్శించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తూ వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం, అక్రమ అరెస్టులకు పాల్పడడం మోడీ ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనియెడల రానున్న రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన సంఘాల కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

# త్రివర్ణ పతాకంతో ప్రగతి విద్యార్థుల దేశభక్తి సందేశం..



రామగిరి, జూలై 22 (ప్రజాజ్యోతి) : జాతీయ పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరిలో ప్రగతి పాఠశాల విద్యార్థులు 500 మీటర్ల పొడవైన త్రివర్ణ పతాకంతో నిర్వహించిన భారీ ర్యాలీ ఆకట్టుకుంది. ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీని రామగిరి ఎస్సై శ్రీనివాస్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం భారతీయుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ పతాక గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని, విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో దేశానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని సూచించారు. ర్యాలీలో విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రజల్లో జాతీయ జెండా విశిష్టతపై అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ చిహ్నాల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ డాక్టర్ శరణ్య మారుతి, పాఠశాల ఇన్‌చార్జి కొప్పుల గోవర్ధన్, ఉపాధ్యాయులు వీర్రాజు, రవీందర్, దేవదాస్, ఇందిరా, రజిత, బిందు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో నిలిచిన రంగరావుపల్లి..హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.

హర్షం వ్యక్తం చేస్తూ...సర్పంచ్ శంకరయ్యను మరియు బిఎల్ఓ మౌనిక ను సత్కరించిన గ్రామస్తులు.



గంగాధర జూలై 22: (ప్రజా జ్యోతి): మండలంలోని రంగరావుపల్లి గ్రామం సర్ కార్యక్రమం 100శాతం పూర్తి చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ మహిళా సంఘాల తరపున ధనలక్ష్మి గ్రూప్ సభ్యులు గ్రామ వివో ద్యావ శ్రీలత గ్రూప్ సభ్యులు బిఎల్ఓ దోమకొండ మౌనిక ను మరియు సర్పంచ్ దాసరి శంకరయ్య ను ఘనంగా శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధ్యావ బహదూర్ రెడ్డి, వార్డ్ సభ్యులు జక్కుల ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది మచ్చ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

–..రూ.72 లక్షల వ్యయంతో షెడ్, మరుగుదొడ్లు, నూతన జేసీబీ ప్రారంభం
–– రోడ్డు విస్తరణపై వ్యాపారులతో ఎమ్మెల్యే సమావేశం





పెద్దపల్లి, ప్రతినిధి జూలై 22 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు బుధవారం పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మహిళా పోలీస్ స్టేషన్‌కు ప్రజల సౌకర్యార్థం సుమారు రూ. 29 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్, మరుగుదొడ్లను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి రూ. 43 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన నూతన జేసీబీ వాహనాన్ని స్వయంగా నడిపి ప్రారంభించారు. తర్వాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "క్యాచ్ ది రైన్" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా, ప్రతి సంస్థలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాలు సమృద్ధిగా నిల్వ ఉండటంతో పాటు భవిష్యత్ తరాలకు నీటి కొరత తలెత్తకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం పెద్దపల్లి జెండా నుంచి మసీదు రోడ్డు వరకు ఉన్న హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులపై వ్యాపారుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రజల సహకారం, మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యుల సమన్వయంతో 55 అడుగుల రోడ్డు విస్తరణకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయాన్ని వ్యాపారులు స్వాగతించి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు నరేష్, రాజమణి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఖిల్లా దారిలో హరితహారం..
## మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం



రామగిరి, జూలై 22 (ప్రజాజ్యోతి) : "మొక్కలు నాటుదాం.. భావితరాలకు ఆక్సిజన్ పంచుదాం" అనే సందేశంతో హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం రామగిరి ఖిల్లాకు వెళ్లే రహదారి ఇరువైపులా ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని వారు అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రాపు ప్రవళిక ప్రశాంత్, హార్టికల్చర్ ప్రిన్సిపాల్ ప్రణీత్, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్, వార్డు సభ్యుడు కలవెన రవి, టెక్నికల్ అసిస్టెంట్ లింగాల వినోద్, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవెన జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించిన బీజేపీ నేతలు

### ..రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం
### .. కాంగ్రెస్ వైఖరిపై ఆగ్రహం



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 22 (ప్రజాజ్యోతి): ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు భారతదేశం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని గుర్తించి గౌరవిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలపై బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసిన ఘటనకు నిరసనగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ పేంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు, సర్పంచ్ వెలుపుల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్ల మనోహర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా కార్యదర్శి శివంగరి సతీష్, మహంతా కృష్ణ, సమ్మయ్య, ఈర్ల శంకర్, ఒళ్ల తిరుపతి, ఎల్లంపల్లి శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, గుడ్ల సతీష్, ఉప్పు కిరణ్, మనోహర్, సతీష్, రాజు, ఫహీం, సురేందర్, అఖిల్, సందీప్, మంతెన కృష్ణ, మధుకర్, అనిల్, అంజి, శివతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో అర్ధరాత్రి దొంగల హల్చల్

- సినీ ఫక్కీలో భారీ దొంగతనం
- పీఎంజే జ్యువెలర్స్ దోపిడీ మరువకముందే.. మరో భారీ దోపిడీ
- ఇంట్లోకి చొరబడి కుటుంబాన్ని బంధించి దోపిడీ
- రూ.25 లక్షల నగదు, 54 తులాల బంగారం అపహరణ
- వరుస దోపిడీలతో వణికిపోతున్న కరీంనగర్
- దొంగలకు కరీంనగర్ సేఫ్ జోన్‌గా మారుతోందా..?
- భయాందోళనలో నగర ప్రజలు







**కరీంనగర్ క్రైం, జూలై 22, (ప్రజాజ్యోతి):**
ఒకప్పుడు ప్రశాంత నగరంగా పేరొందిన కరీంనగర్‌లో వరుస దొంగతనాలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలర్స్ దోపిడీ ఘటనను పోలీసులు ఛేదించి నిందితులను అరెస్టు చేసినా, నేరగాళ్ల ఆగడాలకు మాత్రం అడ్డుకట్ట పడినట్లు కనిపించడం లేదు. ఆ ఘటన మరువకముందే తాజాగా నగరంలోని భగత్‌నగర్ చౌరస్తాలో ఓ ఇంటిలో అర్ధరాత్రి జరిగిన భారీ దోపిడీ మరోసారి నగర భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అర్ధరాత్రి సమయంలో ఆరు నుండి ఎనిమిది మంది సాయుధ దుండగులు పక్కా ప్రణాళికతో ఓ ఇంటిని లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పాల్పడ్డారు.

**సినీ ఫక్కీలో దోపిడీ..**
నగరంలోని భగత్‌నగర్ చౌరస్తాలో అజ్మత్ అలీ అనే ఓ ఇంటి యజమాని మంగళవారం రాత్రి 12:30 గంటల సమయంలో బయట లైట్ ఆఫ్ చేసేందుకు రాగానే మాటు వేసిన దుండగులు అతడిని అదుపులోకి తీసుకుని బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించారు. అనంతరం ఇంట్లో ఉన్న వృద్ధులతో పాటు నలుగురు కుటుంబ సభ్యులందరినీ తుపాకులు, కత్తులతో బెదిరించి చేతులు కట్టేసి ఒకే చోట కూర్చోబెట్టారు. వారి కేకలు బయటకు వినిపించకుండా నోట్లో గుడ్డలు కుక్కి, ఇంట్లో టీవీ శబ్దాన్ని భారీగా పెంచి దాదాపు గంటన్నర పాటు బీభత్సం సృష్టించారు.

ఆ తర్వాత ఇంట్లోని ప్రతి గదిని క్షుణ్ణంగా గాలించిన దుండగులు బీరువాల్లో దాచిన, ఒంటిపై ఉన్న 54 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు, రూ. 25 లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లను దోచుకెళ్లారు. అంతేకాకుండా ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న రెండు ద్విచక్ర వాహనాలను కూడా తీసుకుని ఎలాంటి ఆనవాళ్లు లేకుండా పరారయ్యారు. దుండగులు వెళ్లిపోయిన తర్వాత బాధితులు బంధనాల నుంచి బయటపడి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ముమ్మరం చేశారు. దుండగులు ముందస్తుగా ఇంటిపై పూర్తి సమాచారం సేకరించి, పలుమార్లు రెక్కీ నిర్వహించిన అనంతరమే ఈ దోపిడీకి పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అదే సమయంలో ఇంటి వివరాలు తెలిసిన వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా? లేదా అంతర్గత సమాచారం ఆధారంగానే ఈ దోపిడీ జరిగిందా? అనే కోణంలోనూ దర్యాప్తును ముమ్మరం చేశారు. అన్ని కోణాల్లో విచారణ చేపట్టిన పోలీసులు కీలక ఆధారాల కోసం సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నారు.

**పీఎంజే దోపిడీ తర్వాత మరో భారీ షాక్...**
కొద్ది రోజుల క్రితమే కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్ లో జరిగిన భారీ దోపిడీ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆ కేసును పోలీసులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఛేదించి నిందితులను అరెస్టు చేశారు. ఆ కేసును ట్రైనీ డీఎస్పీలకు కేస్ స్టడీగా కూడా వివరించే స్థాయిలో పోలీసులకు ప్రశంసలు లభించాయి. అయితే అదే నగరంలో మళ్లీ భారీ దోపిడీ జరగడం నేరగాళ్లు ఏమాత్రం భయపడటం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పెరుగుతున్న నేరాలు.. ప్రజల్లో ఆందోళన...**
ఇటీవలి కాలంలో కరీంనగర్ నగరంలో చోరీలు, దోపిడీల ఘటనలు వరుసగా వెలుగుచూస్తుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇళ్లలో ఉండాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. విలువైన వస్తువులను ఇంట్లో ఉంచుకోవడానికే ప్రజలు వెనుకంజ వేస్తున్నారు.

**గస్తీ మరింత పెంచాలంటున్న ప్రజలు..**
నగరంలో వరుస దోపిడీల నేపథ్యంలో రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేయాలని, ప్రధాన కూడళ్లతో పాటు కాలనీల్లో కూడా పోలీసు నిఘాను పెంచాలని నగర ప్రజలు కోరుతున్నారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచిస్తున్నారు. వరుస ఘటనలకు చెక్ పెట్టి ప్రజల్లో భద్రతా భావం కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అభిప్రాయపడుతున్నారు.



# జమ్మికుంట 17వ వార్డులో మౌలిక వసతుల కొరత

## – సీసీ రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజల అవస్థలు





**జమ్మికుంట, జూలై 22 (ప్రజా జ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ 17వ వార్డు ప్రజలు కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు వీధుల్లోనే నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, పందుల బెడద అధికమై ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారి రహదారులు పూర్తిగా బురదమయంగా మారి కాలినడకన వెళ్లడమే కష్టంగా మారుతోందని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు పాఠశాలలకు వెళ్లడం, వృద్ధులు, మహిళలు రాకపోకలు సాగించడం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు కూడా వీధుల్లోకి రావడం కష్టంగా ఉంటోందని పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై స్పందించిన నూనె శివకుమార్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో 17వ వార్డు అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా వార్డు సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికి అమలు కాలేదని, ప్రజల ఇబ్బందులను గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, పక్కా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, నిల్వ నీటి తొలగింపు, దోమల నివారణ కోసం ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలు, పందుల సంచారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఈ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం కొనసాగిస్తే వార్డు ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నూనె శివకుమార్ హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి 17వ వార్డు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# రచ్చపల్లి పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు




**ధర్మారం, జులై 22(ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో బోనాల ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. మూడో, నాలుగో తరగతి తెలుగు పాఠ్యాంశంలో ఉన్న "తెలంగాణ బోనాలు" పాఠాన్ని ఆచరణాత్మకంగా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనాచార్యులు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల పండుగ విశిష్టతను వివరించారు. "బోనం" అనే పదం "భోజనం" అనే పదం నుంచి ఉద్భవించిందని, అమ్మవారికి బెల్లం అన్నాన్ని నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ అని తెలిపారు. అలాగే బోనంలో ఉపయోగించే వేపాకు ఔషధ గుణాలు, దాని శాస్త్రీయ ప్రాముఖ్యతతో పాటు బోనాల పండుగ వెనుక ఉన్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణలో ప్రదర్శనలు ఇవ్వడంతో వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు బోనాలతో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర రజిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ తాళ్లపల్లి ప్రమీల, ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, సౌమ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బురదమయమైన పాఠశాల దారికి విముక్తి

## – సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా కృషి



**కోనరావుపేట, జూలై.22(ప్రజాజ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం తీవ్రంగా దెబ్బతింది. వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు నడిచే ప్రధాన దారితో పాటు, టాయిలెట్లు, వాష్‌రూమ్‌లకు వెళ్లే త్రోవ అంతా పూర్తిగా బురదమయంగా మారింది. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థలు పడ్డారు. ముఖ్యంగా చిన్న పిల్లలు జారిపడే ప్రమాదం ఏర్పడటంతో ఆందోళన వ్యక్తమైంది. ఈ సమస్యపై సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా, తక్షణమే స్పందించారు. విద్యార్థుల ఇబ్బందులను తన స్వంత కుటుంబ సమస్యగా భావించి, వారి భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే రంగంలోకి దిగారు. పాఠశాల ప్రాంగణంలోకి వాహనాల ద్వారా మట్టిని తెప్పించి, ప్రధాన దారితో పాటు టాయిలెట్లకు వెళ్లే త్రోవపై పోయించి చదును చేయించారు. ఒక మహిళా సర్పంచ్‌గా గ్రామంలోని ప్రతి విద్యార్థికి సురక్షితమైన వాతావరణం కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. బడికి వచ్చే పిల్లలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా విద్యను అభ్యసించాలనే సేవా సంకల్పంతో గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సమయానికి స్పందించి సమస్యను తీర్చిన సర్పంచ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హరిదాసు నగర్ లో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు

## – అభినందించిన ఎంపీడీవో సత్తయ్య



**ఎల్లారెడ్డిపేట జూలై 22 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామం సర్పంచ్ చిర్లం నాగరాజ్ యాదవ్ గ్రామంలో ప్లాస్టిక్ నివారించడానికి స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేశారు కాలుష్యం వల్ల ఇబ్బంది పడుతున్నారు ఉద్దేశంతో హరిదాస్ నగర్ గ్రామ పంచాయతీలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి అందరు ఉచితంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎంపీడీవో సత్తయ్య గ్రామ సర్పంచిని సిరం నాగరాజు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి రమేష్ మహిళలు మహిళా సంఘాల నాయకులు గ్రామస్తులు హాజరయ్యారు.

# తనుశ్రీ లో పెట్టుబడి భవిష్యత్తులో బంగారు బాట

## – తనుశ్రీ చైర్మన్ ఎలుక సంతోష్



**తిమ్మాపూర్,జూలై 22 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తనుశ్రీ హెడ్ ఆఫీస్ లో బుధవారం జరిగినటువంటి మీటింగ్ లో తనుశ్రీ సీఎండి ఎలుక సంతోష్ కుమార్ మాట్లాడుతూ భూమిపై పెట్టిన పెట్టుబడి భవిష్యత్తులో మీ పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే భూమి విలువ భవిష్యత్తులో ఎప్పుడూ రెండింతలుగా అలాగే నాలుగింతలుగా పెరుగుతుందే తప్ప తగ్గుదల అనేది ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాంగోపాల్ రెడ్డి, రీజినల్ మేనేజర్లు శ్రీశైలం, రఘుపతి,భూక్యా సంతోష్ నాయక్,మేనేజర్లు డి జ్యోతి,శోభారాణి,కొంపెల్లి హిమజ,ఆంజనేయులు, నరేష్,నాగుల శ్రీనివాస్,పద్మ రిపోర్టర్ కొంపెల్లి శాంతికుమార్ తనుశ్రీ మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

## “సర్”ప్రక్రియపైఅఖిలపక్షనేతలతోఆర్డీఓకా ర్యాలయంలో ఆర్డీఓ సమీక్ష సమావేశం

### పొడగించిన“సర్”ప్రక్రియగడువునుప్రతిఓటరుసది ్వనియోగంచేసుకోవాలనిఓటర్లకు ఆర్డీఓ విజ్ఞప్తి




**వేములవాడ,జులై,22:ప్రజాజ్యోతి.**ఎన్నికల సంఘం విధించిన గడువు లోపున “సర్”ప్రక్రియ సంపూర్ణంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని బీఎల్ఓ, బీఎల్ఏ లకు ఆర్డీఓ విజ్ఞప్తి!కే. ఎస్. బి. కుమారిఆర్డీఓ వేములవాడ“సర్” స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకార్యక్రమం పటిష్టవంతంకై,పారదర్శకతకై,ె ంపూర్ణ వంత ంకై,విజయవంతంకై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,ఎన్నికల సంఘం పొడగించిన 10 రోజుల గడువు ఆగస్టు 3 వ తేదీతో ముగిస్తున్నందున ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవా లని,అమూల్యమైన ఓటును సద్వినియోగ పరుచుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా బీఎల్ఓలు మరియు బీఎల్ఏ లు తీవ్రంగా కృషిచేయాలని అఖిలపక్ష నేతల సమీక్ష సమావేశంలో ఆర్డీఓ కే. ఎస్. బి. కుమారి ఆన్నారు.వేములవాడ నియోజకవర్గంలో మొత్తం 2,29,132 మంది ఓటర్లకు గాను నేటి వరకు 1,94,433 మంది ఓటు హక్కును నమోదుచేసుకున్నారని,84. 86 శాతం ఓటరు నమోదు జరిగిందని, “సర్”గడువు ముగిసే లోపున అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని ఆర్డీఓ అన్నారు.సమావేశంలో అఖిలపక్ష నేతలు పొలాస నరేందర్, మైలారం రాము, పిన్నింటి హన్మాండ్లు,చింతలకోటి రామస్వామి గౌడ్,శ్రావణ్ ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ బ్యూరో, జులై 22( ప్రజాజ్యోతి )** మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడ ుతూ పాఠశాలలు, కళాశాలలో మత్తు పదార్థాల దుష్పరిణావాలపై అ ఒవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల వారీగా ప్రాజెక్టుల పరిధిలో నమోదైన కేసుల వివరాలను తెలుసుకు న్నారు.నెలవారి ప్లాన్ తో పాటు ఏడాది పాటు చేసే కార్యక్రమాలను రూపొందించాలని వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ.. విద్యాసంస్థలు, దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించి తనిఖీలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. డీఈవో చైతన్య జైనీ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నిరోధక క్లబ్బులు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు .పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెంటెట్ నాగేశ్వరరావు తెలిపారు. డీడబ్ల్యూఓ సరస్వతి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో వాలంటీర్ల సహాయంతో తరచుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి..

### -నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి...
### - ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన..
### - మల్లారపు ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి...




**సిరిసిల్ల టౌన్ జూలై 22(ప్రజాజ్యోతి):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నీట్ విద్యార్థులకు న్యాయం జరగాలని జంతర్మంతర్ దగ్గర నీట్ విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి దాడులను ఖండిస్తూ విద్యార్థులతో కలిసి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాలు దేశంలోని సుమారు 22 లక్షల మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నటువంటి విధంగా ఉన్నాయని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్షలకు సంబంధించిన విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా, కేంద్ర ప్రభుత్వం పోలీస్ బలగాలను వినియోగించి టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ కెనాన్లు ప్రయోగించి, లాఠీ ఛార్జ్ చేయడం అత్యంత దారుణమని ఖండించారు. విద్యార్థులపై ఇలాంటి అణిచివేత చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తమ హక్కుల కోసం ప్రశ్నించే యువతను బలవంతంగా అణచివేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడడం బాధాకరమని పేర్కొంటూ, గాయపడిన వారందరికీ తక్షణమే నాణ్యమైన వైద్యం అందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం, వారి గొంతును నొక్కివేయడానికి ప్రయత్నించడం తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అలాగే నీట్ పరీక్షలను ఎన్టిఏ ద్వారా కేంద్రీకృతంగా నిర్వహించడం వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ప్రతి రాష్ట్రం తమ రాష్ట్రంలోనే పరీక్షలను నిర్వహించేలా అధికారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టిఏను పూర్తిగా రద్దు చేసి పారదర్శకమైన, విద్యార్థులకు అనుకూలమైన వ్యవస్థను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రిని భర్తరాఫ్ చేయాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో దేశ రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రషీద్ , రిషి, మనోజ్, భువనేశ్వర్, నిఖిల్, చందు, చరణ్, అరుణ్, వినయ్, శ్రీశంక్, లవేశ్వర్, సాయి, తౌహీద్ తదితరులు పాల్గొన్నారు.

# కోరా , ఎ.ఎన్.సి పాఠశాలల్లో ఘనంగా జాతీయ పతాక స్వీకరణ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్,జూలై 22 (ప్రజాజ్యోతి )** జాతీయ పతాక స్వీకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరంలోని కోరా హైస్కూల్, విద్యానగర్ మరియు ఎ.ఎన్.సి పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం దేశభక్తి వాతావరణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాలల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 100 మీటర్ల పొడవైన భారత జాతీయ పతాకాన్ని భుజాలపై మోస్తూ నగర ప్రధాన వీధుల గుండా ప్రభాత భేరి నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపడంతో పాటు జాతీయ పతాకం పట్ల గౌరవ భావాన్ని చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అంతర్జాతీయ జిల్లా 320+ గవర్నర్ లయన్ మోర బద్రేశం, లయన్స్ క్లబ్ కో-ఆర్డినేటర్ ఇనుగంటి రమేష్తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు భారత జాతీయ పతాక విశిష్టత, త్రివర్ణ పతాకంలోని మూడు రంగుల ప్రాముఖ్యత, అశోక చక్రం సందేశం, జాతీయ పతాకాన్ని గౌరవించే విధానాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ జాతీయ పతాకానికి వందనం చేసి దేశభక్తిని చాటిచెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, “జాతీయ పతాకం మన దేశ గౌరవానికి ప్రతీక. ప్రతి విద్యార్థి జాతీయ పతాకాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతమైన భారత పౌరుడిగా ఎదగాలి. దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ చైతన్యం వంటి విలువలను చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలి” అని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. విజేతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందిస్తూ వారి ప్రతిభను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ మోసాల బాధితులకు శుభవార్త.....

### మనీ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ద్వారా డబ్బు తిరిగి పొందే అవకాశం

### .....ఎస్సై రాహుల్ రెడ్డి..

**ఎల్లారెడ్డిపేట జూలై 22 (ప్రజా జ్యోతి )** సైబర్ నేరాల బారిన పడి తమ డబ్బులను కోల్పోయిన బాధితులకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో టి ఎస్ సి ఎస్ బి శుభవార్త అందించింది సులభంగా తిరిగి పొందేందుకు మనీ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ అను ఆపును అందుబా టులోకి తీసుకువచ్చింది డైరెక్టర్ శ్రీమతి శాఖ గోయల్ ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం కేంద్ర హోమం శాఖ నుండి రిపండ్కుసంబంధించిన ఎస్ఎంఎస్ లేదా నోటిఫికేషన్ అందుకున్న అర్హులైన బాధితులకు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్ట్ ఇన్ హోటల్లో దరఖాస్తు చేసు కోవచ్చని సంబం ధిత బ్యాంకుల ధ్రువీకరణ అనంతరం కార కులైన బాధి తులకు బ్యాంకాక్ లో నేరుగా జమ అవుతాయని అన్నారు



# మంత్రి హోదాపై ఎమ్మెల్యేకు బైక్ ర్యాలీతో శుభాకాంక్షలు తెలిపిన 6వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్



సుల్తానాబాద్, జూలై 22: (ప్రజా జ్యోతి) ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు రాష్ట్ర మంత్రి హోదా లభించిన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణం 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ ఎమ్మెల్యే విజయరమణారావు నివాసం శివపల్లి వరకు కొనసాగింది. ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ మంత్రి హోదా లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణారావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాకం సాయికిరణ్ మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా విజయవంతంగా సేవలందిస్తున్న విజయరమణారావుకు రాష్ట్ర మంత్రి హోదా రావడం సుల్తానాబాద్‌తో పాటు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# వారాహి నవరాత్రి ఉత్సవాల్లో శ్రీలలితా సహస్రనామ పారాయణం



వీణవంక, జూలై 22 ( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ పాదుకాపీఠంలో జరుగుతున్న శ్రీ భూ వారాహి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఎనిమిదో రోజు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. జమ్మికుంట శివాలయానికి చెందిన భవాని భజన మండలి ఆధ్వర్యంలో శ్రీలలితా సహస్రనామ పారాయణం నిర్వహించగా, అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో భక్తిమయ వాతావరణం నెలకొనగా, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం శ్రీ పాదుకాపీఠంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నర్సింగాపూర్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ భూ వారాహి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. తొమ్మిది రోజుల పాటు జరుగుతున్న ఈ నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి అనుగ్రహంతో భక్తి, శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా భక్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భగత్ నగర్ చోరీ కేసు చేదించి బాధితులకు న్యాయం చేయాలి

– దోపిడీకి గురైన బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పిన యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ కార్పొరేషన్, జూలై 22(ప్రజా జ్యోతి):- మంగళవారం రాత్రి కరీంనగర్ నగరంలోని భగత్ నగర్‌లో ఒక తీవ్రమైన దుర్ఘటన చోటుచేసుకుంది. దొంగలు భగత్ నగర్ లోని భగత్ సింగ్ విగ్రహం చౌరస్తా వద్దగల ఒక ఇంట్లో చొరబడి కుటుంబ సభ్యులను బంధించి దోపిడీకి పాల్పడ్డారు. విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్ రావు బుధవారం దోపిడీ జరిగిన ప్రదేశానికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. ఇంట్లో ముగ్గురు మహిళలు, ఒక పెద్ద మనిషి మాత్రమే ఉన్న సందర్భాన్ని చూసి దొంగలు రెచ్చిపోయి, ఆ పెద్ద మనిషి అజ్మత్ అలీ అలియాస్ మున్నాభాయ్, మహిళలను ఒకరిని బంధించి భయాందోళనలకు గురిచేశారు. మహిళ నోట్లో గుడ్డలు కుక్కి ఇంట్లోని వస్తువులను చిందరవందర చేసి, బీరువాలు పగలగొట్టి బంగారం, నగదును దోచుకెళ్లారని అన్నారు. బాధితులు , కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... సుమారు 50 తులాల బంగారం అపహరణకు గురైందని అలాగే, చిట్టీల ద్వారా వచ్చిన సుమారు రూ. 20 లక్షల నగదును కూడా దొంగలు ఎత్తుకెళ్లారని వివరించారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ గారు తీవ్రంగా స్పందించి.. ఆయన వెంటనే కరీంనగర్ సీపీ తో ఫోన్‌లో మాట్లాడారని పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకునే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరీంనగర్ సీపీ కూడా స్వయంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి, పరిస్థితిని సమీక్షించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే ఈ కేసుపై లోతైన విచారణ ప్రారంభించిందని చెప్పారు. దొంగలను కచ్చితంగా పట్టుకుని, ప్రజల సొత్తును రికవరీ చేస్తారన్న పూర్తి విశ్వాసం మాకు ఉందని అన్నారు. ఇలాంటి ఘటనల వల్ల ప్రజల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టి, వారిలో నమ్మకాన్ని, భద్రతా భావాన్ని కలిగించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని, కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు ఆ దిశగా పనిచేయాలని తెలియజేశారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఇప్పటికే కొన్ని ప్రాంతాలకు చేరుకున్నారని సమాచారం ఉంది. సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తున్నారు. దొంగలు మాట్లాడిన భాష, వారి ప్రవర్తన ఆధారంగా వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారా? లేక స్థానికులతో వారికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోందని, రాబోయే ఒకటి, రెండు రోజుల్లోనే పోలీసులు ఈ కేసును పూర్తి స్థాయిలో ఛేదించి, బాధితులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాంపల్లి రేణుక– శ్రీనివాస్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'సఫాయి అప్నా... బీమారీ భగావో కార్యక్రమం.



కరీంనగర్ కార్పొరేషన్, జూలై 22(ప్రజా జ్యోతి):- " సఫాయి అప్నా... బీమారీ భగావో" కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పారిశుధ్యం, ఎన్విరాన్‌మెంటల్ విభాగం అధికారులు, కార్మికులు " స్పెషల్ డ్రైవ్" చేపట్టారు. నగరంలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన టవర్ సర్కిల్ ప్రాంతం మార్కెట్ ఏరియాలో కూరగాయలు, పండ్లు, పూల వ్యాపారులను భాగస్వామ్యం చేస్తూ చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్రధాన గార్బేజ్ పాయింట్లలో పేరుకుపోయిన దాదాపు 3 టన్నుల చెత్తను కార్మికులు, సిబ్బంది తొలగించారు. టవర్ సర్కిల్ వ్యాపార దుకాణాల యజమానులకు పరిసరాల పరిశుభ్రత, తడి–పొడి చెత్త వేరు చేయడం పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రతి షాపు యజమాని తమ దుకాణం ముందు తప్పనిసరిగా చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి..చెత్తను రోడ్లు, డ్రైన్లలో పడేయకుండా డబ్బాల్లో సేకరించాలని సూచించారు. సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి ప్రతిరోజు వచ్చే 'స్వచ్ఛ ఆటో' కార్మికులకు అందించాలన్నారు. నగరాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో వ్యాపారులు, స్థానిక ప్రజలు నగరపాలక సంస్థకు సహకరించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నగర పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధుల వస్తాయని... ఎప్పటికప్పుడు మీ చుట్టు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల బాధితులకు శుభవార్త

## మనీ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ద్వారా డబ్బు తిరిగి పొందే అవకాశం

### ఎస్సై రాహుల్ రెడ్డి పలు సూచనలు

ఎల్లారెడ్డి పేట, జూలై 22(ప్రజాజ్యోతి: సైబర్ నేరాల బారిన పడి తమ డబ్బులను కోల్పోయిన బాధితులకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో టి ఎస్ సి ఎస్ బి శుభవార్త అందించింది సులభంగా తిరిగి పొందేందుకు మనీ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ అను ఆపును అందు బాటులోకి తీసుకువచ్చింది డైరెక్టర్ శ్రీమతి శాఖ గోయల్ ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం కేంద్ర హోం శాఖ నుండి రిప ఒద్కు సంబ ంధించిన ఎస్ఎంఎస్ లేదా నోటి ఫికేషన్ అందు కున్న అర్హులైన బాధి తులకు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్ట్ ఇన్ హోటల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సంబంధిత బ్యాంకుల ధ్రువీకరణ అనంతరం కారుకు లైన బాధితులకు బ్యాంకాక్ లో నేరుగా జమ అవుతాయని అన్నారు

## మంత్రి హోదా లభించిన విజయరమణరావును కలిసి అభినందించిన సర్పంచులు



పెద్దపల్లి ప్రతినిధి జూన్ 22, ప్రజా జ్యోతి న్యూస్:ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి హోదా కల్పించిన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి చిన్న రాత్ పల్లి మాజీ సర్పంచ్ దాసరి నరేందర్ ఆయనను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విజయరమణరావు మాట్లాడుతూ తనకు మంత్రి హోదా కల్పించినందుకు సీఎం, మంత్రివర్గ సహచరులకు ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజా సేవకుడికి మంత్రి హోదా

### విజ్జన్నను సత్కరించిన వినోద్



పెద్దపల్లి ప్రతినిధి జులై 22 ప్రజా జ్యోతి: పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే విజ్జన్న (విజయ రమణారావు) కు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి హోదా కల్పించడం సంతోషకరమని విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును శివ పల్లి లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాం క్షలు తెలిపారు. ఇప్పటికే పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపేలా విజ్జన్న చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. భవిష్యత్తులో కీలక మంత్రిత్వ శాఖను కేటాయించాలని ఆకాంక్షిస్తున్నానని వినోద్ రెడ్డి తెలిపారు.

# పాత వారికే ప్రాధాన్యం.. కొత్త వారికి నిరాశ

– మంత్రి పొన్నంకు మహిళా సంఘాల ఫిర్యాదు

– పాఠశాల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

చిగురుమామిడి/జూలై 22, ప్రజా జ్యోతి చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ వ్యవహారంపై మహిళా సంఘాల సభ్యులు బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫిర్యాదు చేశారు. మహిళా సంఘాల సభ్యుల కథనం ప్రకారం.. మధ్యాహ్న భోజన నిర్వహణ అంశం కోర్టు వివాదంలో ఉందని ప్రధానోపాధ్యాయురాలు గ్రామసభలో సర్పంచ్, గ్రామస్థుల సమక్షంలో పేర్కొన్నారని తెలిపారు. అనంతరం జూన్ 12న నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ తీర్మానాన్ని అనుసరిస్తానని చెప్పినా, తర్వాత మహిళా సంఘాల తీర్మానం తీసుకురావాలని సూచించారని ఆరోపించారు. మహిళా సంఘాల తీర్మానం సమర్పించిన అనంతరం సర్పంచ్ తీర్మానం కావాలని, అది ఇచ్చిన తర్వాత త్రిమెన్ కమిటీ తీర్మానం కావాలని కోరుతూ ప్రక్రియను జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. త్రిమెన్ కమిటీ సమావేశంలోనూ కొత్త మహిళా సంఘాలకు అవకాశం ఇవ్వకుండా, గత నాలుగేళ్లుగా మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న వారినే కొనసాగించేలా ప్రధానోపాధ్యాయురాలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, తమ విషయంలో మాత్రం వివక్ష చూపుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా, గత ఫిబ్రవరిలో పాఠశాల తరగతి గదిలో విద్యార్థులు మద్యం, కూల్‌డ్రింక్ బాటిళ్ల తెచ్చుకొని తరగతి గదిలో సేవించిన ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు విచారణ చేపట్టకపోవడం కొసమెరుపు. ఈ అంశాలతో పాటు మధ్యాహ్న భోజన నిర్వహణ వివాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది స్థానికంగా చర్చనీయాంశమైంది.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి



కరీంనగర్ కార్పొరేషన్, జులై 22(ప్రజా జ్యోతి ):- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేసి...నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుండి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ టెలికాన్ఫరెన్ నిర్వహించారు. నగరంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ తీరును... ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, ఆన్ లైన్ నమోదు ప్రక్రియ తో పాటు బిఎల్ఓ, సూపర్ వైజర్ల వారిగా ఎస్ఐఆర్ పర్సెంటేజ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియ వేగవంతం పలు సూచనల చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ టెలికాన్ఫరెన్ ద్వారా మాట్లాడుతూ... ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత ను పాటించి....గడువులోగా పూర్తి చేయాలన్నారు. మరో మూడు రోజుల్లో 95% పూర్తయ్యేలా తగిన చర్యలు తీస్కోవాలన్నారు. పూరోగతి తక్కువ ఉన్న బూతుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని... ఎప్పటికప్పుడు ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ఓ లు బాధ్యతగా ఆన్ లైన్ నమోదు చేయించాలని ఆదేశించారు. నివాసాలు మారిన, మరణించిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఓటర్ జాబితాలో ఒక్క ఓటు తప్పిపోకుండ జాగ్రత్తలు తీస్కోవాలన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

– వెయ్యి నగదు తో పాటు రైస్ బ్యాగ్ పంపిణీ

– సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్

కొనరావుపేట, జూలై.22(ప్రజాజ్యోతి)కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన జిన్నా చంద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్,గ్రామపంచాయతీ పాలకవర్గం తో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగడ సానుభూతి తెలుపుతూ వెయ్యి రూపాయల నగదు తో పాటు 25 కిలోల రైస్ బ్యాగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.సమాజం లోని ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. లబ్ధిదారులు బియ్యం అందజేసిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు జాగిరి కిరణ్ గౌడ్, మొకనపెల్లి బాలరాజు, గ్రామస్తులు జిన్నా సత్తయ్య,జిన్నా పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



# భూసమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి లక్ష్యం

## :అదనపు కలెక్టర్ బీ.ఎస్. లత స్పష్టం

**(గొల్లపెల్లి జులై 22 ప్రజాజ్యోతి)** గొల్లపెల్లి మండలం లోని బీంరాజ్ పల్లి రీ సర్వేలో అధికారులకు రైతులు సహకరించాలిఆధునిక సాంకేతికత జియో ట్యాగింగ్‌తో భూముల గుర్తింపు గొల్లపల్లిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీ సర్వే పనులను అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా పూర్తిచేసి రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత పేర్కొన్నారు భీమ్ రాజ్ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం భూభారతి రీ సర్వేపై నిర్వహించిన అవగాహన సదస్సు గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం జియో ట్యాగింగ్ పద్ధతి ద్వారా ప్రభుత్వ పట్టా భూములను స్పష్టంగా వేర్వేరుగా గుర్తిస్తున్నట్లు తెలిపారు భూముల సరిహద్దు వివాదాలకు తావులేకుండా లోటుపాట్లను సరిదిద్దేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని సర్వే మరియు రెవెన్యూ అధికారులకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు గ్రామసభల ద్వారా వివాదాల పరిష్కారం వివాదాస్పద భూముల వివరాలను నేరుగా గ్రామసభల్లో చర్చించి పారదర్శకంగా సమస్యలను పరిష్కరి




స్తామని తెలిపారు డిజిటల్ భూధార్ ఇ కొత్త పాస్ పుస్తకా లు సర్వే పూర్తయిన ప్రతీ భూమికి ప్రత్యేక మ్యాప్ తయారు చేస్తారని రైతులకు భూధార్ (డిజిటల్ భూ గుర్తింపు సంఖ్య) కేటాయించి కొత్త పాస్ పుస్తకాలను జారీ చేస్తామని వివరించారు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు పెండింగ్ సర్వే దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లను మండలాల వారీగా అందుబాటులోకి తెచ్చినట్లు స్పష్టం చేశారు ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి ఉప సర్పంచ్ బొమ్మెన రాజమ్మ స్థానిక తహశీల్దార్ మాజీద్ మహమ్మద్ అబ్దుల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎడ్ల జీవన్ పంచాయతీ కార్యదర్శి శైలజ పాల్గొన్నారు అలాగే వార్డు సభ్యులు సాగర్ తిరుపతి కుమార్ ప్రవీణ దీవెన రాజేశ్వరి గంగవ్వల తో పాటు గ్రామ పెద్దలు రైతు సోదరులు గ్రామ ప్రజలు హాజరయ్యారు

# జిపి నిధుల గోల్ మాల్ పై విచారణ.. నిజాలు వెలికి తీసేనా?

### – జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టాలనీ కోరుతున్న పిర్యాదు దారు



**ఎండపల్లి, జూలై 22 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామపంచాయతీలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారుల ఆదేశం మేరకు బుధవారం ఎంపీడీవో నిర్వహించిన విచారణ నామ మాత్రంగా సాగిందని సామాజిక సేవకులు ఫిర్యాదు దారు అమరగొండ సత్యనారాయణ ఆరోపి ంచారు .ప్రస్తుత సర్పంచ్, గత పంచాయతీ కార్యదర్శి తమ సతీమణిల ఖాతాలకు సుమారుగా 2 లక్షల 50 వేల రూపాయల ప్రభుత్వ నిధులు మళ్లించారని ఆధారాలు చూపించినా వాటిని బహిరంగంగా పరిశీలించకుండా లిఖితపూర్వకంగా ఇవ్వాలని మాత్రమే ఎంపీడీవో చెప్పినట్లు ఆరోపించారు.అలాగేస్మశాన వాటికలో పాత మోటారును కొత్తదిగా చూపించి అధిక బిల్లులు చెల్లించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని ఆరోపిం చారు.అలాగేప్రత్యేక అధికారుల పాలనలో అనామకుల పేర్లతో లక్షల రూపాయలు డ్రా చేశారని, ఇందులో మండల స్థాయి అధికారుల పాత్ర కూడా ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.అలాంటి అనుమానం ఉన్న మండల స్థాయి అధికారిని విచారణకు పంపి , విచారణ చేయడం పై విచారణలో నిజాలు బయట పడేలా లేవని,వారి విచారణపై మాకు నమ్మకం లేదని జిల్లా స్థాయి అధికారులు స్వయంగా గ్రామానికి వచ్చి సమగ్ర విచారణ జరిపి నిజాలను వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# గ్రామాభివృద్ధి కై మంత్రి అడ్లూరీ నీ కలిసిన రాజారాంపల్లి నేతలు,



**ఎండపల్లి, జూలై 22 ప్రజా జ్యోతి** మండలంలోని రాజారంపల్లి కి చెందిన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ సంఘ రమేష్,ఉప సర్పంచ్ మెరుగు జానీ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సామాజిక సేవా పరులు ఏలేటి చంద్రారెడ్డి, తదితరులు గ్రామాభివృద్ధి కోసం సంక్షేమ శాఖ అడ్లూరీ లక్ష్మన్ కుమార్ ను ధర్మపురి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, మంత్రి సానుకూలంగా స్పం దించినట్లు సమాచారం, గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతున్న గ్రామ పంచాయతీ పాలక వర్గం, సేవల్లో ముందు ఉండి గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఏలేటి వంశీయులపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రాజరాంపల్లిపల్లి గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏలేటి చంద్రారెడ్డి ఉపసర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మేరుగు జంపన్న (జానీ) తదితరులు పాల్గొన్నారు,

# బాలికలకు ఎనీమియా నిర్ధారణ శిబిరం



**మేడిపల్లి, జూలై 22: ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో బాలికలకు ఎనీమియా నిర్ధారణ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 88 మంది బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో హిమోగ్లోబిన్ 10 గ్రాములు/డెసిలీటర్ కంటే తక్కువగా ఉన్న విద్యార్థినులను ఐఎంఏ వైద్యులు పరీక్షించి అవసరమైన మందులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.శిబిరంలో నలుగురు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు, జడ్‌పీహెచ్ఎస్ కొండాపూర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ జంగిలి రాధ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభురాయుడి కుంట పరిరక్షణకు అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

**భీమారం జులై 22 ప్రజాజ్యోతి** భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని ప్రభురాయుడి కుంటపై కబ్జా ఆరోపణల నేపథ్యంలో భీమారం తహసీల్దార్ కే. వరంధన్, నీటిపారుదల శాఖ ఈఈ ప్రశాంత్ కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కుంటలో కొంత భాగం ఆక్రమణకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించిన అధికారులు, కుంట పూర్తి విస్తీర్ణాన్ని సర్వే చేసి అధికారిక హద్దులను నిర్ధారిస్తామని తెలిపారు. వర్షపు నీరు కుంటలోకి చేరే ప్రవాహ మార్గాన్ని పునరుద్ధరించి, మత్తడి మరమ్మతులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతామని వెల్లడించారు. ప్రభుత్వ భూములు, కుంటలను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు, రైతులు ప్రభుత్వ నీటి వనరుల పరిరక్షణలో భాగస్వాములు కావాలని తహసీల్దార్ కే. వరంధన్ పిలుపునిచ్చారు.



## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి,జూలై 22:ప్రజా జ్యోతి కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధ వారం మేడిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొంబరావుపేట సర్పంచ్ గంగారెడ్డి, దేశవేని కృష్ణ, ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, నూతిపెల్లి చిన్న భూమయ్య, తిప్పిరెడ్డి రాజారెడ్డి, ఆర్మూరి హరీష్, ఆర్మూరి వంశీ, తోపారపు నవీన్, డబ్బా బాబుగౌడ్, బండ్ర అనిల్, ఎండీ అన్సర్, డబ్బా నాగరాజ్, కేతవేణి మనోజ్, నరేష్, సీహెచ్ మల్లారెడ్డి, శ్రీనివాస్, విజయ్ కుమార్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుంపేట మత్స్య సంఘం నూతన కమిటీ ఎన్నిక



కథలాపూర్, జులై 22(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా దోప్పల అభిషేక్, ఉపాధ్యక్షుడిగా రంజిత్, కార్యదర్శిగా గడ్డం ఇత్తరు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలు, మత్స్యకారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. సంఘం అభివృద్ధికి కృషి చేసి, మత్స్యకారుల సంక్షేమం కోసం పనిచేయాలని సభ్యులు ఆకాంక్షించారు.

## రాహుల్ అరెస్టుపై కాంగ్రెస్ నిరసన



భీమారం : జులై 22 ప్రజాజ్యోతి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాలలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చేపూరి నాగరాజు, సీనియర్ నాయకుడు బద్దం రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్షసాధింపు చర్యలను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల్లో జాగ్రత్తలు పాటించాలి

### – శాస్త్రవేత్త డా. విజయ్ భాస్కర్



మేడిపల్లి,జూలై 22 ప్రజా జ్యోతి ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. విజయ్ భాస్కర్ సూచించారు. బుధవారం మేడిపల్లి మండలంలోని కొండాపూర్, మేడిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీతో కలిసి వరి, పత్తి, మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు పంటల వారీగా సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వరి నాట్లు వేసే సమయంలో కాలిబాటలు ఏర్పాటు చేయడంతో పాటు, ముదిరిన నాట్ల పైభాగాన్ని కత్తిరిస్తే మొక్కల పెరుగుదల మెరుగుపడి చీడపీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు.పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి కనిపిస్తోందని, వాటి నివారణకు ఏసిఫేట్ 1.5 గ్రాములు లేదా క్లోరోపైరిఫాస్ 2 మి.లీ. మందును వేపనూనె 5 మి.లీ.తో కలిపి లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడంతో పాటు ఎకరానికి ఎనిమిది ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేయాలని రైతులకు వివరించారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశమున్నందున రైతులు ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు, కూరగాయల సాగుపై కూడా దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సృజన, అభ్యుదయ రైతులు మల్లారెడ్డి, భాస్కర్, గంగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో ఎలక్ట్రికల్ ఆటోక్యాడ్ వర్క్‌షాప్




కొడిమ్యాల, జూలై 22,(ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో (అటానమస్) ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఐసీ హైదరాబాద్ సహకారంతో రెండు రోజుల ఎలక్ట్రికల్ ఆటోక్యాడ్ వర్క్‌షాప్ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జి. నర్సింహ మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్, విభాగాధిపతి డా. సి. రాధాచరణ్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఐసీ నిపుణులు డా. టి. ముత్తుకుమారన్, రాబిన్ జేమ్స్ ఎలక్ట్రికల్ ఆటోక్యాడ్‌పై శిక్షణ అందించారు.వర్క్‌షాప్‌కు డా. ఎస్. జగదీష్ కుమార్, డా. పి. సంగీత సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మారంలో వెల్మల గంగాధర్ ను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 22) కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామం కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ వెల్మల గంగాధర్ తండ్రి చిన్న గంగారం పరమపదించారు కాగా ఈరోజు టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి కుటుంబాన్ని పరామర్శించారు వారితో పాటుగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి , మాజీ అధ్యక్షులు కొంతరాజం , ధర్మారం గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి , ఎం.పీ.టి.సీ సుభాష్ రెడ్డి , సాగర్ తదితరులు పాల్గొని, దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.